# DEPARTMENT OF TRAINING & PLACEMENT

## SREE CHAITANYA EDUCATIONAL INSTITUTIONS: KARIMNAGAR

### RISE CORP PVT LTD PLACEMENT DRIVE on 10-03-2014

# శ్రీచైతన్యలో రిక్రూట్‌మెంట్ డ్రైవ్



**ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కంపెనీ ప్రతినిధులు, కళాశాల లెక్చరర్లు**

తిమ్మాపూర్, న్యూస్‌లైన్ : మండలంలోని శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో రైజ్ కార్ప్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో 12 మంది విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేసుకున్నట్లు కంపెనీ ప్రతినిధి హెచ్‌ఆర్ నీలకంఠేశ్వర్‌రావు తెలిపారు. అప్లికేషన్స్, సాప్‌ను కంపెనీ అభివృద్ధి పరుస్తుందని, హైదరాబాద్, వైజాగ్, యూఎస్ వంటి ప్రదేశాల్లో సంస్థ కార్యాలయాలు ఉన్నాయని పేర్కొన్నారు. రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌కు 110 మంది హాజరుకాగా.. మూడు రౌండ్ల పరీక్ష అనంతరం 12 మంది ఎంపికయ్యారు. కళాశాల సెక్రటరీ మాట్లాడుతూ ఇప్పటివరకు కళాశాలలో తొమ్మిది ప్రముఖ కంపెనీలతో ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించాయని పేర్కొన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ఆయనతో పాటు కళాశాల ప్రిన్సిపాళ్లు ఆర్‌వీఆర్‌కే చలం, ప్రసాదరాజు, టీపీవో సుధాకర్, చంద్రసేనాచారి, విభాగాల హెచ్‌వోడీలు, కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

SAKSHI on 11-04-2014

# శ్రీచైతన్య ప్రాంగణ నియామకాలకు 12 మంది ఎంపిక



తిమ్మాపూర్ శ్రీచైతన్య కళాశాలలో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

**తిమ్మాపూర్:** మండలంలోని శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలల ప్రాంగణంలో గురువారం రైస్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీవారు ప్రాంగణ నియామకాలు చేపట్టారు. సీఎస్ఈ, ఐటీ కోర్సులలో బీటెక్ ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులు 110 మంది ప్రాంగణ నియామకాలకు హాజరయ్యారు. 3 రౌండ్ల ఎంపిక ప్రక్రియ అనంతరం 12 మంది విద్యార్థులు హైదరాబాద్‌లో జరిగే చివరి దశకు ఎంపికయ్యారు. కంపెనీ ప్రతినిధి నీలకంఠేశ్వర్ మాట్లాడుతూ అప్లికేషన్ డెవల్‌ఎమెంట్, సాప్ వంటి వాటిని కంపెనీ అభివృద్ధి పరుస్తుందని యుఎస్, హైదరాబాద్, వైజాగ్‌లో సంస్థ కార్యాలయాలున్నాయన్నారు. కళాశాల సెక్రటరీ ముద్దసాని రమేశ్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు కళాశాలల్లో 9 ప్రముఖ సంస్థలు ప్రాంగణ నియామకాలు చేపట్టాయని తెలిపారు. ప్రిన్సిపల్స్ డాక్టర్ చలం, ప్రసాద్‌రాజు, టీపీవోలు సుధాకర్, చంద్రసేనాచారి పాల్గొన్నారు.

ANDHRA JYOTHI on 11-04-2014